నగరంలో మూడు కొత్త రైల్వే స్టేషన్లు

-అల్వాల్ లయోలా కాలేజ్, ఆనంద్‌బాగ్, మౌలాలీ
-త్వరలో రైల్వేశాఖ నుంచి అధికారిక ప్రకటన

హైదరాబాద్, మే 5,ప్రభాతావర్త: హైదరాబాద్ ఎంఎంటీఎస్ సేవలను మరింత చేరువ చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే రెడీ అయింది. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మోలాలీ క్వార్టర్స్ వద్ద మూడు కొత్త స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి రైల్వే బోర్డుకు పంపింది. ఘట్‌కేసర్ సనత్‌నగర్ సెక్షన్‌లో ఈ స్టేషన్లు రావడం వల్ల శివారు ప్రాంతాల ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. త్వరలోనే వీటికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో భాగంగా ఎంఎంటీఎస్ వ్యవస్థలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే కొత్తగా మూడు స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో ఈ స్టేషన్లను నిర్మించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాల నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది. ఘట్‌కేసర్ నుంచి సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్ల రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఈ మార్గంలో కొత్త స్టేషన్ల అవసరం పెరిగింది. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రూపొందించారు. అల్వాల్ లయోలా కాలేజీ వద్ద స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం ఇటీవల సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి, స్టేషన్ నిర్మాణానికి ఉన్న సాంకేతిక అవకాశాలను పరిశీలించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు.
రైల్వే నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. అయితే చర్లపల్లి నుంచి నేరేడ్‌మెట్ వరకు ప్రస్తుతం ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల నివసించే వేలాది మంది ప్రయాణికులు చర్లపల్లి లేదా నిజామాబాద్ మార్గంలో వెళ్లే రైళ్లను ఎక్కాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ నిర్మిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కాలనీవాసులకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి.
మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ పరిసరాల్లో దాదాపు 2 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. రైల్వే ఉద్యోగుల కుటుంబాలతో పాటు చుట్టుపక్కల ప్రైవేట్ కాలనీల ప్రజలకు ఈ ప్రాంతంలో స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగా మారింది.
ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే వేలాది మందికి నేరుగా నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం దక్కుతుంది. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రెండో దశ పనుల కోసం తన వంతు నిధులను విడుదల చేస్తూ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మూడు కొత్త స్టేషన్లు పూర్తయితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యంత చౌకైన, వేగవంతమైన రవాణా మార్గం అందుబాటులోకి వస్తుంది. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



హైదరాబాద్ వార్త

ఓఆర్ఆర్‌పై రోడ్ సేఫ్టీ చర్యలు

-వాహనదారుల మొబైల్స్‌కు భద్రతా సందేశాలు
-నిద్రమత్తుతో 33 శాతం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల 25 శాతం,
-అతివేగంతో15, టైర్లు పేలి 14 శాతం ప్రమాదాలు
-రోజూ ఐదారు ప్రమాదాలు.. పూర్తిస్థాయి కట్టడికి చర్యలు
-నగర పోలీసు కమిషనర్ విసి సజ్జనార్

ఓఆర్ఆర్‌పై ప్రయాణికుల భద్రతపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సజ్జనార్, చిత్రంలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ వివిఎస్ఎన్‌వి.ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు

హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త : మహానగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడంతో పాటు రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టే దిశగా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అధ్యక్షతన టీజీఐసీసీసీలో మంగళవారం కీలక సమన్వయ సమావేశం జరిగింది. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ, జీహెచ్ఎంసీ, హెచ్‌జీసీఎల్, ఐఆర్బీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలు, అదనపు డీసీపీలు ఈ భేటీలో పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు. తొలుత ఓఆర్ఆర్ నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. రోడ్ సేఫ్టీపై తీసుకుంటున్నచర్యలు గురించి వివరించారు. అనంతరం సీపీ సజ్జనర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలతోనే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. నిత్యం సగటున 2.80 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ మార్గంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం సగటున రోజూ ఐదారు ప్రమాదాలు జరుగుతున్నాయని, సమన్వయంతో పనిచేస్తూ వీటిని సున్నాకు తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి కేవలం చలాన్లు విధించడమే కాకుండా ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని, అలాగే ఓఆర్ఆర్ పైకి ప్రవేశించే వాహనదారుల మొబైల్స్‌కు భద్రతా సందేశాలు పంపాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ట్రాఫిక్ మార్షల్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు. బ్రేక్‌డౌన్ మినహా ఇతరత్రా కారణాలతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలను నిలుపకూడదని, అనివార్య పరిస్థితుల్లో ఆపాల్సి వస్తే తక్షణమే హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి.. తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకుని ఎడమ వైపు చివరి లేన్‌లో మాత్రమే నిలపాలని స్పష్టం చేశారు. గత నాలుగు నెలల గణాంకాలను పరిశీలిస్తే.. నిద్ర మత్తు వల్ల 33 శాతం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల 25 శాతం, అతివేగంతో 15 శాతం, టైర్లు పేలడం వల్ల 14 శాతం ప్రమాదాలు చోటుచేసుకున్నా యని, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వీటిని నివారించవచ్చని వివరించారు.
రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రమాదాల కట్టడికి తమ శాఖ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్యంగా వాహనాల ఫిట్‌నెస్, టైర్ల నాణ్యత తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఓఆర్ఆర్ పైనా రోడ్ సేఫ్టీపై ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఎన్‌హెచ్ఏఐ డీజీఎం పి.మీరా అనుష, ఎన్‌హెచ్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రవణ్ ప్రకాశ్, హెచ్‌జీసీఎల్ సీజీఎం సి.హెచ్. పరమజ్యోతి, జీఎం ఎం.చంద్రశేఖర్, జీహెచ్ఎంసీ ఎస్ఈలు బి.నరేందర్‌గౌడ్, డి కిష్టప్ప, ఐఆర్బీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గిరిశ్వర్ మామిడన్న, సీనియర్ జనరల్ మేనేజర్ సి. సుధీర్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటం బిస్వజిత్ సింగ్‌లతో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, అవినాశ్ కుమార్, మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ రెడ్డి, కె.మనోహర్, శ్రీనివాసులు, సైబరాబాద్ డీసీపీలు శేషాద్రినిరెడ్డి, సి.హెచ్. శ్రీనివాస్, ఎన్.కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ టీమ్స్ ఆస్పత్రిని పరిశీలించిన అధికారులు

టిమ్స్ ఆస్పత్రిని పరిశీలిస్తున్న అధికారుల బృందం

కంటోన్మెంట్, మే 5 ప్రభాతవార్త: అల్వాల్ టీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు భవనల సముదాయాన్ని రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి పి. ప్రవీణ్య, ఐ.ఏ.ఎస్. మంగళవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో చీఫ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బి) బిల్డింగ్స్ జి. రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బి) ఎలక్ట్రికల్ వై. లింగారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బి) ప్రాజెక్ట్ సర్కిల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బి) ప్రాజెక్ట్ డివిజన్1, హైదరాబాద్‌తో పాటు ఇతర ఆర్అండ్‌బి ఇంజనీర్లు, మెడికల్ ఆఫీసర్లు, టీజీఎంఎస్ఐడీసీ అధికారులు, ఎంఎస్ డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ శ్రీ జి.వి.ఎన్. మధుసూదన్ రావు పాల్గొన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న వైద్య సేవలు, విభాగాల ప్రణాళిక, అలాగే రోగుల నిర్ధారణ. చికిత్స కోసం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఆధునిక పరికరాలపై చీఫ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బి) బిల్డింగ్స్ జి. రాజేశ్వర్ రెడ్డి వివరాలు తెలియజేశారు. టీమ్స్ అల్వాల్ ఆసుపత్రి న్యూరో సైన్సెస్‌లో అత్యుత్తమ సేవలు అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా, అడ్వాన్స్‌డ్ ట్రామా కేర్, మెడికల్ టూరిజం సదుపాయాలతో పాటు (జీజీహెచ్, కుత్బుల్లాపూర్) టీచింగ్ హాస్పిటల్‌గా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ కన్సల్టేషన్ గదులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, జనరల్ వార్డులు మరియు రోగులకు అందుబాటులో ఉండే ఇతర సౌకర్యాలను ప్రత్యేక కార్యదర్శి స్వయంగా పరిశీలించారు. మెడికల్ హెల్త్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, టీజీఎంఎస్ఐడీసీ సంయుక్తంగా చేపడుతున్న పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించి, సివిల్ పనులు మరియు అవసరమైన పరికరాల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో గుర్తించిన పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి, విభాగాల మధ్య సమన్వయంతో మిగిలిన లోపాలను సరిచేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, ప్రారంభోత్సవానికి రెడీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

కూకట్‌పల్లి జోన్‌లో రెచ్చిపోతున్న అవినీతి తిమింగలాలు

-అవినీతికి కేరాఫ్ సిటీ ప్లానర్, ఇఈ, డీఇల కార్యాలయాలు

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త: సిఎంసి కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, ఆల్విన్ కాలనీ, మాదాపూర్, మూసాపేట్ సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ విభాగాలు అవినీతి, అక్రమ వసూళ్లకు అడ్డాలుగా మారాయి. నగరం, శివారు ప్రాంతాల్లో ఓ వైపు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేస్తూనే ఉన్నా కొందరు అధికారులు,సిబ్బందిలో ఏమాత్రం భయం లేకుండా మామూళ్ల కోసం ప్రజల్ని జలగల్లా పీడిస్తున్నారు. కూకట్‌పల్లి జోన్ సిటీ ప్లానర్ కార్యాలయం అవినీతి అక్రమ వసూళ్లలో రికార్డు సృష్టిస్తోంది. అదేవిధంగా కూకట్‌పల్లి సర్కిల్ 52, మూసాపేట్ సర్కిల్ 53 ఈ రెండు సర్కిల్‌లకు ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి కనుసన్నుల్లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. జోన్ సిటీ ప్లానర్ కార్యాలయంతో పాటు 52, 53 ఏసీపీ కార్యాలయంలో ముడుపులు ఇస్తేనే ఫైళ్లు ముందుకు కదులుతున్నాయి. భవన నిర్మాణాల అనుమతులతో పాటు ఓసీలు జారీ కావాలంటే లక్షలాది రూపాయల ముడుపులు ముడితేనే ఆ ఇద్దరు అధికారుల ఆమోదం ముద్ర పడుతుంది. అడిగినన్ని ముడుపులు ఇవ్వకుంటే పనులు కాని పరిస్థితి నెలకొంది. కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్న ఆ ఇద్దరు అధికారులు కరప్షన్ కింగ్‌ల్లా మారారు.

అవినీతిలో రికార్డు సృష్టిస్తున్న ఇఈ, డీఇల కార్యాలయాలు

కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, మాదాపూర్, ఆల్విన్ కాలనీ, మూసాపేట సర్కిళ్లలో ఇఈ, డీఇల కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. కొన్ని నెలల క్రితం ఏసీబీ దాడుల్లో జోన్ ఎస్ఇ అడ్డంగా దొరికిన విషయం తెలిసిందే. అయినా ఇంజనీరింగ్ విభాగం అధికారుల్లో ఏ మాత్రం భయం లేకుండా అక్రమ వసూళ్లను మరింత వేగం పెంచి లక్షలాది రూపాయలను దండుకుంటున్నారు. పర్సంటేజీలకు అలవాటు పడిన అధికారులు తాము అడిగిన అన్ని ముడుపులు ఇస్తేనే ఫైళ్ళపై సంతకాలు పెడతున్నారు. దీంతో అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తుంది. అదేవిధంగా శానిటేషన్, రెవెన్యూ విభాగాల్లో అధికారులు అవినీతి అక్రమ వసూళ్లకు అడ్డూ అదుపులేకుండా పోయింది.

బల్కంపేట ఎల్లమ్మ సన్నిధిలో అభిషేక్ శర్మ

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అభిషేక్ శర్మ

సంజీవరెడ్డి నగర్, మే 5, ప్రభాతవార్త: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో అభిషేక్ శర్మ మంగళవారం ఉదయం అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ సాయిబాబ గౌడ్ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా లెక్కల స్వీయ గణన ప్రతి ఒక్కరూ చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త: భారతదేశ జనాభా లెక్కలు 2027కు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 2026 ఏప్రిల్ 26 నుండి స్వీయ గణన అధికారికంగా ప్రారంభమైనది. మే 10 వరకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుందని, జిల్లా ప్రజలు, అన్ని రంగాలలో ఉన్నటువంటి ఉద్యోగులు ఈ ప్రక్రియలో పాల్గొని, ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. అధికారిక వెబ్‌సైట్ లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలన, సమానాభివృద్ధికి జనాభా లెక్కలు అత్యవసరమని , స్వీయ గణన సమగ్ర సమాచార సేకరణకు బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు.

గాజులరామారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

జీడిమెట్ల, మే 5, ప్రభాతవార్త
రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలపై మంగళవారం కొరడా ఝుళిపించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం సర్వే నెంబర్ 329/1లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని సమాచారం అందడంతో తహసీల్దార్ ఆదేశాలతో గ్రామ పాలన ఆఫీసర్ డి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రూములు, మూడు బేస్మెంట్లను జేసిబి సహాయం కూల్చివేశారు. భవిష్యత్‌లో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

హైదరాబాద్ శివారులో భారీ అగ్ని ప్రమాదం

మంటలనార్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

సరూర్‌నగర్, మే 5 ప్రభాతవార్త: హైదరాబాద్ శివారులోని ఓ ప్లాస్టిక్ కవర్స్ గోదాముతో పాటు ఓ బిస్కెట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయి. పెద్ద ఎత్తున నష్టం జరిగిన ఈ సంఘటనలు బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పిఎస్ పరిధిలోని కొత్తపేట్ గ్రామం నుండి మల్లాపూర్ వైపు రహదారిలో ఏర్పాటైన ఒక ప్లాస్టిక్ కవర్స్ గోదాములో మంగళవారం మంటలు అంటుకున్నాయి. అసలే వేసవి కాలం కావడంతో వడ గాల్పులకు మంటలు పక్కనున్న అత్తర్ బేకరీ ప్రొడక్స్ యూనిట్‌కు వ్యాపించాయి. దీంతో మంటలు ఉధృతంగా కాగా సమాచారం అందుకున్న ఎల్‌బినగర్, చంద్రాయణగుట్ట ఫైర్ స్టేషన్ల నుండి అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలనార్పాయి. అయితే ఈ సంఘటనల్లో ఎంత మేర ప్రమాదం జరిగిందో వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బేకరీ యూనిట్ యజమాని సయ్యద్ ఇబ్రహీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేశారు.

ఫర్నిచర్ దుకాణాల్లో ....

కొంపల్లి, మే 5, ప్రభాతవార్త
బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి నగర్ కమాన్ నుంచి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి సమయానికి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు ప్రధాన రహదారి పక్కన వరుసగా ఉన్న ఫర్నిచర్ దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సదరు దుకాణాల్లో తలుపులు, కిటికీలు, బల్లలు వంటి కలపతో పాటు సోఫాలు, ఇతరత్రా వస్తువులు విక్రయిస్తుంటారు. ఇవన్నీ వేగంగా మండే వస్తువులు కావడంతో మంటలు ఏకకాలంలో వరుస దుకాణాలకు వేగంగా వ్యాపించాయి. మంటలు ఎత్తుగా ఎగసిపడుతూ సమీప ప్రాంతాలకు దట్టమైన పొగ వ్యాపించడం వల్ల ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరగగా, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ లేదా నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇదే ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం. తక్కువ కాల వ్యవధిలోనే మళ్లీ ఇదే ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించడం స్థానికుల్లో భయాన్ని పెంచింది. వరుస ఘటనలపై అధికారులు దృష్టి సారించి, కారణాలను లోతుగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అగ్నిమాపక విభాగం, పోలీసు అధికారులు సంయుక్తంగా ఘటనపై విచారణ చేపట్టారు.

పోక్సో కేసులో మరో ఐదుగురు అరెస్ట్

జూబ్లీహిల్స్, మే 5,ప్రభాతవార్త: మహిళలను యువతులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు డబ్బు లైంగిక దోపిడీకి పాల్పడిన సంఘటనలో జూబ్లీహిల్స్ పోలీసులు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. పోక్సో కేసులో అరెస్ట్ అయిన చంద్రశేఖర ఆజాద్ అలియాస్ అర్జున్ ను కస్టడీకి తీసుకొని పోలీసులు విచారించిన నేపథ్యంలో మరిన్ని కీలక అంశాలను గుర్తించారు ఇందులో భాగంగానే చంద్రశేఖర ఆజాద్ తల్లి మీనా కుమారి మేనమామ ప్రశాంత్ వినీల్ చౌదరి తో పాటు అతని స్నేహితులు హేమంత్ జితిన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. చంద్రశేఖర ఆజాద్ పాల్పడుతున్న మోసాలతో వీరందరికీ సంబంధం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని పోలీసులు తెలిపారు. నిందితులను న్యాయమూర్తి ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తామని వెల్లడించారు

చెరువులలో దోమలు పెరగకుండా మందుల పిచికారి

: కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

రామంతాపూర్, మే 5 ప్రభాతవార్త : చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉప్పల్ మెట్రో స్టేషన్, సరస్వతి నగర్, ఉప్పల్ భగాయత్, దేవేందర్‌నగర్, రామంతపూర్ పెద్ద చెరువు తదితర ప్రాంతాల్లో పలువురు అధికారులు సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలోని లాంకో పాట్స్‌ను పరిశీలించి, వాటి నిర్వహణ, పచ్చదనం సంరక్షణ, అభివృద్ధి కార్యక్ర మాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఈ గ్రీన్ స్పేస్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం యూసీడీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలతో సమావేశమై, సమాజ భాగస్వామ్యం, మహిళా సాధికారత, గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంపై చర్చించారు. అనంతరం సరస్వతి నగర్ కాలనీలో స్థానికులతో మాట్లాడారు. చెత్తను కేవలం సాట్ శానిటేషన్ ఆటోలకే ఇవ్వాలని సూచించారు. స్థానికులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. పలు వాణిజ్య సంస్థలను సందర్శించి, ట్రేడ్ లైసెన్స్ పరిశీలించారు. మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉప్పల్ భగాయత్ ఫేజ్ 2 దేవేందర్‌నగర్ నాలా, రామంతాపూర్ పెద్ద చెరువు ప్రాంతాల్లో దోమల లార్వా పెరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి తనిఖీలు నిర్వహించారు. దోమల పెరుగుదలను సమర్థవంతంగా నియంత్రించేందుకు వెంటనే డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రేయింగ్ చేపట్టాలని, యాంటీ లార్వల్ చర్యలను మరింతగా బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిజి శైలజ, డిఇ వెన్నెలగౌడ్, శ్రీధర్‌రెడ్డి, ఎఇ శ్వేతశ్రీ పాల్గొన్నారు.

డిజిటల్ జనగణనపై జీహెచ్ఎంసి అధికారుల అవగాహన

వాకర్స్‌కు జనాభా లెక్కల స్వీయ గణనపై ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న డిసి పాపయ్య బృందం

చాంద్రాయణగుట్ట, మే 5, ప్రభాతవార్త : జన గణన -2027లో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ గణనలో విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జీహెచ్ఎంసి చాంద్రాయణగుట్ట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.పాపయ్య కోరారు. మంగళవారం బార్కాస్‌లోని అబ్బాస్ మైదానంలో వాహ్యాళి (వాకింగ్) చేస్తున్నవారిని కలిసి డిజిటల్ విధానంలో జన గణనపై ప్లకార్డుల ద్వారా వివరించారు. ఈనెల 10వరకు డిజిటల్ విధానంలో తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఇది అత్యంత సులవైన విధానమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన వెబ్‌సైట్లోకి వెళ్లి తమ కుటుంబ వివరాలతోపాటు 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. ఆతరువాత వచ్చిన 11 అంకెల ఐడి నెంబర్‌ను జాగ్రత్త పరచుకోవాలని సూచించారు. మే 11 తరువాత ఇంటింటికి వచ్చే గణన అధికారికి ఆ ఐడి నెంబర్‌ను చూపిస్తే సరిపోతుందన్నారు. ఏవైన పొరపాటులు జరిగితే ఆ అధికారికి వివరించాలన్నారు. డిజిటల్ జన గణనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డిఇఇ బాను ప్రతాప్ నాయుడు, ఎఇఇ శ్రీహర్ష, ఎస్ఎస్ లింగారెడ్డి, ఎస్ఎఫ్ఎ మహమూద్, వాకర్స్ పాల్గొన్నారు.

నేటి నుండి రాష్ట్ర సంగీత నాటక అకాడమీ యువనాటకోత్సవాలు

: అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల

రవీంద్రభారతి, మే 5 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో నేటి నుండి 3రోజులు యువ నాటకోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డా. అలేఖ్య పుంజాల మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతీరోజూ రాత్రి 6.30గంటల నుండి నాటక ప్రదర్శనలుంటాయని ఆమె పేర్కొన్నారు. మొదటి రోజు నాటకోత్సవాలను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రెండవరోజు రాష్ట్ర మత్స్య పరిశ్రమ, క్రీడలశాఖల మంత్రి వాకిటి శ్రీహరి, 3వ ఆఖరిరోజు పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని చెప్పారు. మొదటిరోజు 6న డింభకరాజ్యం వీధి నాటకం, గేమ్ సాంఘిక నాటిక, శ్రీమహిషాసురమర్థిని పద్యనాటకం; 7న నిశాహినిశి వీధినాటకం, స్వప్నంరాల్చిన అమృతం నాటిక, స్వామియే శరణం అయ్యప్ప పద్యనాటకం; చివరిరోజు 8న మాయాజాలం డాట్‌కామ్ వీధినాటకం, అమ్మచెక్కిన బొమ్మ నాటిక, యయాతి పద్యనాటక ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు. యువతను ప్రోత్సహించడం కోసం నిర్వహిస్తున్న యువనాటకోత్సవాలకు ప్రవేశం ఉచితమని, అధికసంఖ్యలో యువత, నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అలేఖ్య పుంజాల కోరారు.

నాణ్యత ప్రమాణాలతో నాలా విస్తరణ పనులను పూర్తి చేయండి : పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, మే 5, ప్రభాతవార్త

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా పరికిచెరువు అలుగు నుండి ప్రేమ్ సరోవహర్ అపార్టుమెంట్స్ వరకు రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చెవుడుతున్న నాల విస్తరణ పనులను ఎస్ఎన్‌డిపి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు చేపట్టడంతో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి నగర్ కాలనీలో నాల విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులను రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మాణము పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి ఇంజనీరింగ్ విభాగం డిఈ ధీరజ్, ఏఇ అరుణ్ స్థానిక నాయకులు దొడ్ల రామ కృష్ణ గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, రాజేష్, సంతోష్, శ్రీధర్, ఉమేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సందేహాలను వెంటనే నివృత్తి చేయాలి : కోట నీలిమ

అధికారులతో మాట్లాడుతున్న నీలిమ

సంజీవరెడ్డి నగర్, మే 5, ప్రభాతవార్త:

ఓటరు జాబితా సవరణ కోసం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా. కోట నీలిమ సిబ్బందిని కోరారు. మంగళవారం బీకే గూడలోని జీహెచ్ఎంసీ సహాయ కేంద్రం వద్ద నిర్వహించిన ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని అమలును పరిశీలించిన ఆమె, డీసీ సుజాతతో పాటు ఇతర సిబ్బందితో మాట్లాడారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల స్పందన ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అర్హులందరి పేర్లను ఓటరు జాబితాలో చేర్చాలని అధికారులకు సూచించారు. ఓటర్ల సందేహాల నివృత్తి విషయంలో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని, జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లు తమ వివరాలను ఓటరు జాబితాలో తప్పనిసరిగా సరిచూసుకుని, ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సవరించుకోవాలని సూచించారు. అలాగే జాబితాలో పేరు లేని వారు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన పత్రాలతో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అర్హులైన వారి పేర్లు గల్లంతు కాకుండా చర్యలు తీసుకోవాలని, సవరణ ప్రక్రియలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు చెందిన కత్తి ఐధికాకు బ్యాంకాక్‌లో రజత పతకం

సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:

రజత పతకాన్ని సాధించి భారతదేశ జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న కత్తి ఐధిక

ఇటీవల బ్యాంకాక్‌లో జ రిగిన 'బ్యాంకాక్ ఓపెన్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్-2026' లో పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరానికి చెందిన చిన్నారి కత్తి ఐధికా (9) రజత పత కాన్ని సాధించి సత్తా చాటింది. నగరంలోని డెక్కన్ ఫెన్సింగ్ అకా డమీలో కోచ్ సంజీవ్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన చిన్నారి అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ అద్భుత ప్రదర్శనతో ఈ ఘనత సాధించింది. ఐధికా సాధించిన ఈ విజయం భారత ఫెన్సింగ్‌లో పెరుగుతున్న ప్రతిభకు నిదర్శనగా నిలిచింది. కత్తి ఐధిక అంకితాభావం, క్రమశిక్షణ నిరంతర సాధన ఫలితంగా ఈ విజయాన్ని అందుకుందని క్రీడా వర్గాలు అభినం దించాయి. ఈ రజత పతకం ద్వారా ప్రపంచ ఫెన్సింగ్ పోటీల్లో భారత ఉనికిని మరింతగా చిన్నారి బలోపేతం చేసింది. ఇదే టోర్నమెంట్‌లో అర్జున్‌రెడ్డి కూడా అద్భుత ప్రతిభ కనబరిచి అండర్-8 పురుషుల ఫాయిల్ విభాగంలో పతకం సాధించి అకట్టుకున్నారు. ఈ విజయాలపై డెక్కన్ ఫెన్సింగ్ అకాడమీ హర్షం వ్యక్తం చేసింది.



రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఈవిఎం గోదాన్ని రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి తహసీల్దార్ రాములుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భద్రపరిచిన ఈవిఎంలు, బ్యాలెట్ యాంత్రల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

పేదల దుకాణాలు తొలగించే ముందు ప్రత్యామ్నాయం చూపండి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, మే 5, ప్రభాతవార్త

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

స్థానికుల ఫిర్యాదు మేరకు భరత్ నగర్ కాలనీలో మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు పేరుతో నిరుపేదల జీవనాధారాలను ఏకపక్షంగా తొలగించవద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిరుపేదల దుకాణాలను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయంగా మరో చోట వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించి అప్పుడే దుకాణాలు తొలగించాలని అధికారులకు సూచించారు. తెల్లవారగానే జేసీబీలు పెట్టి రోడ్ల పక్కన ఉన్న చిరు వ్యాపారుల షెడ్లు, తోపుడు బండ్లు కూల్చివేయడం సరికాదని హితవు పలికారు. అనంతరం సియంసి కమీషనర్ సృజన్‌తో ఫోన్‌లో మాట్లాడి అధికారులకు స్పష్టం చేశారు. దుకాణాలు తొలగించే ముందు వ్యాపారులకు తెలియపరచి నోటీసులు ఇవ్వడము, సరి అయినా గడువు ఇవ్వటం ద్వారా అందులో విలువైన వస్తువులు, పని ముట్లులు తీసుకొని జాగ్రత్త పరుచుకొంటారని తద్వారా కొంత నష్టపోకుండా ఉంటారని అన్నారు. తొలగించిన వారికి ప్రత్యామ్నాయంగా సమీపంలోనే వెండింగ్ జోన్ లేదా మార్కెట్ సమీపములో పునరావాసం కల్పించిన తర్వాతే పాత దుకాణాలను తొలగించాలని రోజువారీ కూలీపై ఆధార పడే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని కృష్ణారావు తెలిపారు. అభివృద్ధి అవసరమే, కానీ పేదల పొట్ట కొట్టి కాదని గౌరవప్రదమైన అభివృద్ధి జరగాలి అన్నారు. ఆక్రమణలు తొలగించండి, కానీ ముందు వారికి బతుకుదెరువు చూపించండని కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, ఉమావతి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కుమ్మరి కులస్తులెవ్వరూ లేకపోవడం బాధాకరం : మాజీ డీజిపి పూర్ణచంద్రరావు

కుమ్మరి ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న పూర్ణచంద్రరావు, సూర్యారావు, తిరుమలి, అర్జున్, కీర్తన తదితర అతిథులు

రవీంద్రభారతి, మే 5 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభలో కుమ్మరి కులస్తులు ఎవ్వరూ ఎమ్మెల్యేగా లేకపోవడం, రాజకీయ ప్రాతినిధ్యం దక్కకపోవడం బాధాకరం. వ్యవస్థలోని అసమానతకు నిదర్శనమని ఏఐబిఎస్పీ జాతీయ సమన్వయకర్త, మాజీ డీజిపి డా. జె. పూర్ణచంద్రరావు వాపోయారు. మహనేత కాన్షీరాం సిద్ధాంతం ప్రకారం జనాభా శాతాన్ని ఓటుగా, ఓటును శక్తిగా, శక్తిని పాలనగా మార్చుకోవాలని, ఈ స్థితికి చేరుకోవాలంటే కుమ్మరి సమాజం ఐక్యంగా ఒకే వేదికపైకి రావాలని, రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తూ ముందు కురావాలని పిలుపునిచ్చారు. రవీంద్రభారతి ప్రధానమందిరం వేదికగా సంగెం సూర్యారావు సభాధ్యక్షతన జరిగిన తెలంగాణ కుమ్మరి సర్పంచుల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన 94 మంది కుమ్మరి సర్పంచులు, 150మంది ఉపసర్పంచులు, 1500మంది వార్డు సభ్యులను ఘనంగా సత్కరించి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు శుభాభినందనలు తెలిపారు. ఇది కుమ్మరుల భవిష్యత్తు రాజకీయ శక్తికి బలమైన పునాదిగా భావించాలని చెబుతూ ఎన్నికైన ప్రతినిధులను సన్మానించేందుకు కృషిచేసిన సంగెం సూర్యారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ గ్రామస్థాయి నాయకత్వం మున్ముందు ఎమ్మెల్యేలు, ఎంపిలుగా ఎదిగేందుకు దోహదపడుతుందని, చట్టసభల్లో ప్రశ్నిస్తేనే వారి సామాజికస్థితి మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరుమలి, కె.అర్జున్, విజయకుమార్, నరసింహారావు, దశరథ్, కీర్తన, పార్థసారధి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దాసరి సినిమాలు వాణిజ్యంతో కూడిన కళా ఖండాలు : విసి ఆచార్య నిత్యానంద రావు

ప్రముఖ నటుడు అలీ కి ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డును ప్రధానం చేస్తున్న ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, డాక్టర్ వోలేటి పార్వతీశం, వంశీ రామరాజు, సినీ నటుడు శివ రెడ్డి తదితరులు

చిక్కడపల్లి మే 5, ప్రభాతవార్త : కళాత్మకత ను సమపాళ్లలో మేళవించి వాణిజ్య పరం గా హిట్ సినిమాలను తీయటం లో దాసరి నారాయణ రావు నేర్పరి అని తెలుగు విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య నిత్యానంద రావు అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణలో డైరెక్టర్స్ డే సందర్భం గా విఖ్యాత దర్శకుడు దాసరి నారాయణరావు 80 వ జయంతి సందర్భంగా వివిధ రంగాలకు చెందిన 36 మంది ప్రతిభావంతులు తో పాటు ప్రముఖ నటుడు అలీ కి ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డ్ ప్రదానం సభ నిర్వాహక సంస్థ అధినేత డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. వందే భారత్ సినిమా దర్శక నిర్మాత మల్లం రమేష్, నటుడు శివా రెడ్డి జర్నలిస్ట్ లు రెంటాల జయదేవ్ పులగం చిన్నా రావు విదేశీ ఆంధ్రులు పేరీ వెంకట రమణ ఈ రాంకీ బాలాదిత్య టి రామ లక్ష్మి పి ఎస్ ఎన్ మూర్తి తదితరులు తో పాటు దాసరి నారాయణరావు దంపతుల పేరిట ఆదర్శ దంపతులకు సాహిత్య సంగీత విద్యా రంగ ప్రముఖులకు సత్కారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య నిత్యానంద రావు చేసి మాట్లాడారు దాసరి ఇతివృత్త స్వీకరణ పాటల ఎంపిక లో నాణ్యత ప్రాముఖ్యత చూపే వారని తెలిపారు వంశీ రామరాజు తన శ్రీమతి సుధా దేవి మంచి రచయిత్రి అని ఆమె స్మారకంగా తెలుగు విశ్వవిద్యాలయం లో కీర్తి పురస్కారం ఏర్పాటు చేయాలి అని సూచన చేశారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ దాసరి నారాయణరావు నటుడు గా దర్శకుడు గా నిర్మాత గా కదా రచయితగా సినీ రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందినా ఆయన కుటుంబ పర సినిమాలకె ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు వంశీ రామరాజు స్వాగతం పలుకుతూ దాసరి తో తనకున్న అనుబంధం తెలిపారు వేదిక పై మేనేజింగ్ ట్రస్టీ సుంకర పల్లి శైలజ పర్యవేక్షణ చేయగా సత్యవతి, సుధా మయి వ్యాఖ్యానంలో రామక్రిష్ణ బృందం పాడిన దాసరి నారాయణరావు సినిమాలలోని పాటలు ఆకట్టుకున్నాయి.

ప్రాణాలకు తెగించి రౌడీషీటర్‌ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

-సిసి టీవీలో వెలుగుచూసిన సాహసం

-వీరుడిని వెతికి మరీ సన్మానించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్

హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్ జాహెర్‌ను సన్మానిస్తున్న సీపీ వీసీ సజ్జనార్, చిత్రంలో గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్‌ను అడ్డుకున్నారు. కత్తితో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మంగళవారం బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగంబజార్ జిన్నీ చౌరాహా ప్రాంతంలో మంజు ఓమ్లుతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు. సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కింద పడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్తితో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు. కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్‌ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్‌ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు. నేరం జరుగుతున్నప్పుడు భయపడకుండా, మహమ్మద్ జాహెర్ వలె ధైర్యంతో స్పందించి వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నగరవాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా, డబీర్‌పురకు చెందిన రౌడీషీటర్‌పై గోషామహల్ పీఎస్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అతడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 16 కేసులున్నాయి. ఈ సన్మాన కార్యక్రమంలో గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి రావాలి : బోనాల శ్రీనివాస్ గుప్త

అఫ్జల్‌గంజ్, మే 5 ప్రభాతవార్త:

నియామకపత్రాన్ని అందచేస్తున్న బోనాల శ్రీనివాస్‌గుప్త

రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేసేందుకు యువకులు, మేధావులు ముందు రావాలని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉదాసీన్ ఆశ్రమం పీఠాధిపతి మహంత్ యోగి ప్రశాంత్‌దాస్‌ను ప్రజా ఏక్తా పార్టీ జాతీయ సమన్వయ కర్తగానియ మించి నియాక పత్రాన్ని అందచేశారు. సామాజిక సేవ కార్యక్రమం తోపాటు ఆధ్యాత్మిక నాయకత్వంపై, చురుకైన రాజకీయ భాగస్వా మ్యంలపై సమ్మేళనాన్ని నిర్వహిస్తామన్నారు. అన్ని వర్గాలకు తమ పార్టీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. తెలంగాణ కోఆర్డినేటర్‌గా చంచల్ దేవి సుగంధీ సోని నియమించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

నార్వే వర్క్ వీసా ఇప్పిస్తానని ప్రైవేట్ కన్సల్టెన్సీ మోసం

-విచారణకు ఆదేశించిన చిన్నారెడ్డి

బేగంపేట మే 5, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 35మంది పట్టబద్రులకు నార్వేదేశానికి వర్క్ వీసా మీద ఉపాధి కల్పిస్తామంటూ చెప్పి ఐబుక్ అనే ప్రైవేట్ కన్సల్టెన్సీ మోసం చేసిందని బాధితులు మంగళవారం సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. ప్రవాసీ ప్రజావాణి సమన్వయకర్త బొజ్జా అమరేందర్ రెడ్డి ఫిర్యాదును పరిశీలించి సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డా. చిన్నారెడ్డి దృష్టికి తీసికెళ్ల గా సైబరాబాద్ పోలీసు కమీషనర్ కు ఎండార్స్‌మెంట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర విచారణ జరపాలని సూచించారు. ఐబుక్ కన్సల్టెన్సీ ఒక్కొక్కరి నుంచి ఐదు లక్షల రూపాయలు చొప్పున వసూలు చేసారని, నకిలీ వర్క్ పర్మిట్, నకిలీ వీసా అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారని, తాము మోసపోయామని గ్రహించిన బాధితులు కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

దొంగ ఓట్ల నివారణపై అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, మే 5, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై మంగళవారం అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. 2002 జనాభా లెక్కల ప్రాతిపదికగా ఓటర్ల వివరాలను సేకరించి, ప్రస్తుత ఓటర్లను ధృవీకరించడంతో పాటు కొత్త ఓటర్లను నమోదు చేయనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎక్కడా ఉన్న ఓట్లు తొలగించకుండా, అదే సమయంలో దొంగ ఓట్లు చేర్చకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఓటరును కాపాడుకోవడం ముఖ్యమని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంపై త్వరలోనే డివిజన్ వారీగా మరిన్ని సమావేశాలు నిర్వహించి మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్ల పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ఇది పార్టీ బలోపేతానికి కీలకంగా మారుతుందని అన్నారు. సభ్యత్వం ద్వారా నాయకుల నిబద్ధత, కార్యకర్తల చురుకుదనం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఇక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించినట్లుగా రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలోనే క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు అవకాశమివ్వాలనే లక్ష్యంతో కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మతపరమైన ఆంక్షలను తొలగించి ఎస్సీలకు సంపూర్ణ మత స్వేచ్ఛ కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బోడ రాకేష్‌నాయక్

సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం వెంటనే మత పరమైన ఆంక్షలను తొలగించి షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కు సంపూర్ణ మత స్వేచ్ఛను కల్పించాలని మానవ హక్కుల నేర నిరోధక సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో తాము సుప్రీం కోర్టు ద్వారా న్యాయ పోరాటం చేస్తామని సంఘం హెచ్చరించింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం జాతీయ చైర్మన్ బోడ రాకేష్‌నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కింద ఉన్న ఎస్సీ ఆర్డర్ 1950, క్లాజ్ 3లోని మతపరమైన నిబంధనలకు పూర్తిగా చట్టవిరుద్ధమైనవి, ఏకపక్షమైనదని ఆరోపించారు. దళితులు కేవలం మతం మారినంత మాత్రాన ఎస్సీ హోదాను రద్దు చేయడం సమంజసం కాదని, అలా చేయడం వల్ల వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి దళితులు ఏ మతం ఆచరించినా వారు ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని 14, 15, 16, 21, 25 ఆర్టికల్స్ ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించాలని కోరారు. దళితులు భారత దేశ పౌరులని, ద్వితీయ శ్రేణి పౌరులు కాదని, బానిసలు కాదని వారు స్పష్టం చేశారు. అందరికి సమాన హక్కులు దక్కేలా షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆర్డర్ 1950 లోని మత పరమైన ఆంక్షలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు జాన్ శ్యామ్యూల్, పి.ఏలియా, ఎండి.షహబుద్దీన్, రమేష్, హీరాలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలందించాలి

విద్యార్థిని సన్మానిస్తున్న దేవర శ్రీనివాస్.

కార్వాన్, మే5(ప్రభాతవార్త)

గుడిమల్కాపూర్ డివిజన్ శారదానగర్ సర్కిల్ లోగల న్యూజెన్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థి తెలంగాణ రాష్ట్ర రెండవ స్థానంలో ఉత్తీర్ణతతో ప్రతిభను కనబరిచిన సాత్విక్ అనే ద్యార్థిని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బృందం అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గోల్కొండ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్జి, గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, గోల్కొండ జిల్లా ప్ర.కార్యదర్శి అనంత కృష్ణ, ప్రభు పూజారి, రాజేష్, రాధా కిషన్, సందేశ్ యాదవ్, వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం : జితేందర్‌నాథ్

అల్వాల్, మే 5 ప్రభాతవార్త:

ప్రజా అవసరాలు మేరకు అభివృద్ధి కొనసాగుతుందని మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని మా సంతోషీ కాలనీ ఫేజ్ 1, లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లలో కొనసాగుతున్న యుజిడి, సిసి రోడ్డు పనులు ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి జితేందర్‌నాథ్ పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని కోరారు. అనంతరం స్థానికంగా పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, రమేష్, దిడ్ల స్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరగాలి : సిఐ పశాంత్

సమావేశంలో ప్రసంగిస్తున్న సిఐ

అల్వాల్, మే 5 ప్రభాతవార్త: పండుగల వాతావరణం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అన్ని వర్గాలు ప్రజలు కలిసి మెలసి ఉండాలని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ కోరారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో అల్వాల్ సర్కిల్ డిసి భోగేశ్వర్, మత పెద్దలుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తమ పరంగా ఉంటాయని ప్రజలు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కదలికలకు సంబంధించి తమకు సమాచారం అందించాలన్నారు. జిహెచ్ఎంసి పరంగా అవసరమైన వసతులను కల్పిస్తామని సర్కిల్ డిసి భోగేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐ వీరబాబు, ఎస్ఐలు తరుణ్, రాఘవేంద్ర రెడ్డి, దేవేందర్, మల్లేష్, తులసి రామ్, గీత తదితరులు పాల్గొన్నారు.

మా అన్న ఎమ్మెల్సీ.. నీ అంతు చూస్తా!

జూబ్లీహిల్స్, మే 5, ప్రభాతవార్త:

మా అన్న ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్.. నీ అంతు చూస్తానంటూ ఒక మహిళను బెదిరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్ ఇంద్రానగర్‌కు చెందిన కల్వల శోభ(38) ఒక ప్రకటన సంస్థలో పనిచేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎన్ఆర్ డిజిటల్స్‌కు చెందిన విజయ్ రెడ్డి, మరికొందరు ఆమెతో అసభ్యంగా, దూషణాత్మకంగా మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటీవల అక్రమ ప్రకటన బోర్డులపై ట్విట్టర్‌లో పోస్టు చేయడంతో పాటు లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఒత్తిడి తెచ్చారు. ఏప్రిల్ 29న బంజారాహిల్స్‌లోని హాజీ అలీ జ్యూస్ పాయింట్ వద్ద తన మేనేజర్ సలీంతో కలిసి ఉన్న సమయంలో రాజ్‌కుమార్ అనే వ్యక్తి ద్వారా విజయ్ రెడ్డి పరిచయం అయ్యాడని, ఈ సందర్భంగా తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారం గురించి ప్రశ్నించగా, నీ అంతం చూస్తా అంటూ బెదిరించాడు. తన అన్న ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మద్దతు తనకు ఉందని బెదిరింపులకు దిగాడు. ఈ మేరకు బంజా రాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 79, 351(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లను విక్రయిస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త: ఛండిగడ్‌లో బిటెక్ చదువుతున్న తెలంగాణ విద్యార్థి తక్కువ ధరలకు మద్యం ఖరీదు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తూ పట్టుబడ్డ సంఘటన వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ ఎక్సైజ్ డిటిఎఫ్ బృందం మాటువేసి అతను మద్యం అమ్మకాలకు యత్నిస్తున్న సమయంలో పట్టుకుంది. మనకాల చరణ్ (22) అనే విద్యార్థి ఛండిగడ్‌లో బిటెక్ చదువుతూ చదువులకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో తోటి స్నేహితుల సూచనల మేరకు ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారని డిటిఎఫ్ సిఐ సౌజన్య తెలిపారు. అతని వద్ద నుంచి 50 వేల రూపాయల విలువ గల జానీ వాకర్, చివాస్ రీగ్ బ్రాండ్ల బాటిళ్లను బృందం స్వాదీనం చేసుకుంది. నిందితుడిని మద్యం బాటిళ్ళతో సహా నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించామని ఎఈఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

ఏటీఎం నగదు దుర్వినియోగం కేసులో నిందితుడు అరెస్ట్

సంజీవరెడ్డి నగర్, మే 5, ప్రభాతవార్త:

ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనంగా మారిన ఏటీఎం నగదు దుర్వినియోగం కేసులో నిందితుడు వాసిరెడ్డి సీతారాంను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏటీఎంలలో డబ్బులు తక్కువగా జమ చేసి సుమారు రూ.1.20 కోట్లు దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎస్ఆర్ నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు పి. నవీన్ బ్రాంచ్ మేనేజర్, (సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్) ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. నిందితుడు వాసిరెడ్డి సీతారాం, ఏటీఎంలలో నగదు నింపే (క్యాష్ కస్టోడియన్) గా పనిచేస్తూ తన బాధ్యతలను దుర్వినియోగం చేసినట్లు పోలీసులు తెలిపారు. నిర్ణీత ఏటీఎంలలో డబ్బు జమ చేయకుండా, ఆ మొత్తాన్ని తన వ్యక్తిగత అవసరాలకు మళ్లిస్తూ సుమారు రూ.1.20 కోట్లు దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై 11 ఏప్రిల్ 2026న కేసు నమోదు చేయగా, దర్యాప్తు కొనసాగించిన పోలీసులు నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరిన్ని వివరాలు సేకరిస్తూ పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడికి జైలు

చాంద్రాయణగుట్ట, మే 5, ప్రభాతవార్త : అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక యువకుడికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ ఆర్.గోపి కథనం ప్రకారం... జీ.ఎం.కాలనీ నివాసి, సెల్స్‌మెన్ మహ్మద్ అయాన్ (18) స్థానికంగా అనుమానాస్పదస్థితిలో సంచరిస్తున్నాడు. పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా పొంతలేని సమాధానాలు ఇచ్చాడు. అతనిపై ఈ పెట్టీ కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఎస్.ఎం.ఎం.కోర్టు ముందు హాజరు పరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి అయాన్‌కు రెండు రోజులు జైలుశిక్ష విధించారు. కేసును ఎస్సై చంద్రారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

నేత్రపర్వంగా సాగిన శ్రీవారి గజవాహన సేవ

హోమాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న వేదపండితులు

చిక్కడపల్లి, మే 5 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు గజవాహనసేవలో భక్తులకు దర్శనమిచ్చారు. పాంచరాత్రాగమ శాస్త్రోనుసారంగా క్షేత్రసాంప్రదాయంగా అలయం వ్యవస్థాపక వంశీయులు అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, సహాయ కమీషనర్ వి.అంబుజ ఆధ్వర్యంలో జపహోమ, పూజ, అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతసేవ, బిందె తీర్థం, హవనము, బలిహరణము, బాలభోగము, మంత్రపుష్పం, తీర్థప్రసాదాన్ని భక్తులకు అందించారు. అనంతరం మహానివేదన, మంత్రపుష్పం పూర్తయిన తర్వాత వేదపారాయణము, ద్రావిడ ప్రబంధము భేరి పూజ, మహానివేదన అనంతరం గజవాహనసేవ జరిగింది.

పోలింగ్ స్టేషన్‌ల మ్యాపింగ్ ఖచ్చితత్వంతో ఉండాలి

-అడిషనల్ కమిషనర్ చంద్రకళ

అధికారులతో సమావేశమైన అడిషనల్ కమిషనర్ కె.చంద్రకళ

సికింద్రాబాద్, మే 5 ప్రభావార్త: పోలింగ్ స్టేషన్ల పరిధిలో మ్యాపింగ్ పనులను వ్యవస్థబద్ధంగా పూర్తిస్థాయిలో నిర్వహించాలని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (ఎన్నికలు) కె. చంద్రకళ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ మెట్టుగూడ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ పమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతీ బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్)లు తప్పనిసరిగా ఇంటింటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే గుర్తించిన లోపాలను ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణమే సరిదిద్దాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని గడువులోగా ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆమే ఆదేశించారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా మ్యాపింగ్ వివరాలను ధృవీకరించి, హౌస్ ట్యాగింగ్, మ్యాపింగ్ పనులను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని అసిస్టెంట్ ఈఆర్డీలకు సూచించారు. అధనంగా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు బిఎల్లు, సూపర్వైజర్ల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఆమే ఆదేశించారు. కార్యక్రమంలో ఈఆర్డీ ఎంఎన్ఆర్ జ్యోతి, అసిస్టెంట్ ఈఆర్డీలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నూతన డిజిపి,కలెక్టర్‌లతో ఎమ్మెల్యే శ్రీగణేష్ బేటీ

నూతన డిజిపిని సి.వి.ఆనంద్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మే 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన సి.వి.ఆనంద్‌ను,హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్ ప్రియాంక ఆలను మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజా సేవలో వారి పదవి కాలం విజయవంతంగా సాగాలని తెలిపారు. రాష్ట్రానికి హైదరాబాద్ జిల్లాకు మెరుగైన పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందచేస్తున్న మాజీ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, కౌన్సిలర్స్ ఐక్యవేదిక నాయకులు

ముషీరాబాద్, మే 5, ప్రభాతవార్త: మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్య వేదిక ప్రతినిధులతో కలసి ఆయన శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మేడి శంకర్ మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉచితంగా వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు బస్ పాసులు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలు పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర సల హాదారు చామల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బీరెల్లి రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి రామరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ పాల్గొన్నారు.

నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం

హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త :

జలమండలి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల నుండి 8:30 గంటల వరకు కొండాపూర్ వార్డు, ఓఅండ్ఎం డివిజన్ 20, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఆనంద్‌నగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్ ప్రాంతాలలో నల్లాకు బిగించిన మోటార్లను అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించి న 22 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియో గదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది. ఒకవేళ తక్కువ ప్రెజర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-పిసిసి మాజీ కార్యదర్శి లక్‌పతి యాదగిరి గౌడ్

హైదరాబాద్, మే 5 ప్రభాతవార్త : సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉన్నంతవరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ డంకా మోగించి మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మాజీ పీసీసీ కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలకు చెక్ పెట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. కేరళలో కాంగ్రెస్ విజయం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు,సీఎం సలహాదారులు హరిహర వేణుగోపాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడు టీవీకి అధ్యక్షుడు విజయ్ తెలంగాణలో అమలవుతున్న పథకాలను కాపీ కొట్టి విజయం సాధించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా బెంగాల్ తరహాలో నెక్స్ట్ తెలంగాణలో టార్గెట్ అంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.బీసీలకు సుముచితస్థానం కల్పిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరి జోడిని ప్రజలు ఆదరిస్తున్నారని తెలంగాణలో ఏ పార్టీ గెలవదు అని లక్‌పతి యాదగిరి గౌడ్ పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు ఎస్ఆర్‌ఐని సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

అడ్డగుట్ట,మే 5 ప్రభాతవార్త: ఎన్నికల కమీషన్ చేపట్టిన ఓటర్ సబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్.) హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటర్ల జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను సరి చేసుకోవాలని మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్ సూచించారు. అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత నక్క మధు ఆధ్వర్యంలో సోమవారం తుకారాంగేట్ చౌరస్తాలో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్ జిహెచ్ఎంసి, ఎన్నికల విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఓటర్ జాబితాలో ఎవరైనా మృతి చెందితే వెంటనే వాటి పేర్లను తొలగించాలన్నారు. పేర్లు, చిరునామా,వయసు వంటి వివరాల్లో పొరపాట్లు జరిగితే సరి చేసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్.అనే కార్యక్రమం ప్రతి ఓటర్‌కు ఎంతో ఉపయోకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ లింగాని ప్రసన్న, నాయకులు శ్రీరాములు, అమర్, రమేష్, మహేందర్, రాము, గోవింద్, రెడ్డి, వడ్లూరి సరేందర్, వడ్డెర ఎల్లయ్య, వసంత, మహేశ్వరీ,భాగ్యలతో పాటు జిహెచ్ఎంసికి చెందిన సతీష్, ఆర్.పీలు పాల్గొన్నారు.

తుకారాంగేట్‌లో నిర్వహించిన ఎస్.ఐ. ఆర్ సర్వే హెల్ప్ డెస్క్‌లో పాల్గొన్న తహశీల్దార్ అసదుల్లాఖాన్,అడ్డగుట్ట డివిజన్ నాయకులు

అడ్డగుట్టలో . ..

అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ఎస్.ఐ.ఆర్.హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ మాజీ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో నకిలీ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను తొలగించేందుకు ఎస్.ఐ.ఆర్.కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిని తొలగించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని ప్రసన్న శ్రీనివాస్, సత్తయ్య గౌడ్,నర్సింగ్, అయోధ్య, దేవయ్య, ఇస్మయిల్, గోపీ,శంకర్‌లు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పాటించడంలో అన్ని పార్టీలు విఫలం : జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్,మే 5,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా శరవేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు బీసీలకు అనుకూలంగా ఉన్నాయని, నేపాల్ లో జెన్ జీ ఉద్యమం, తమిళనాడులో టీవీకే పార్టీలు అధికారంలోకి దూసుకొచ్చాయని ఇలాంటి తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా మెజార్టీ ప్రజలైన బీసీ లు రాజ్యాధికారం కైవస్ చేసుకోవడం ఇదే తరహాలో పోరాడితే 2029 లో రాజకీయ అధికారం దక్కడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈమేరకు మంగళవారం ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ అధ్యక్షతన, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలు అయినా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మూడు కూడా సామాజిక న్యాయం పాటించడం లేదన్నారు. అగ్రకులాల పార్టీలో ఎన్నటికీ బీసీలకు న్యాయం జరగదని, బీసీ ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమంగా ముందుకు తీసుకు వెళ్తామని, అందుకు బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయ నిర్మాణం చేపడతామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అందులో భాగంగానే జూన్ రెండో వారంలో లక్షలాదిమందితో బీసీ విద్యార్థి రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తామని, జులై 12 న బీసీల రాజకీయ ప్లీనరని నిర్వహిస్తామని, ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసెప్టెంబర్ మొదటి వారం నుండి నవంబర్ చివరి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రథ యాత్ర నిర్వహిస్తామని డిసెంబర్ నెలలో లక్షలాది మందితో హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో బీసీల రాజకీయ శంఖారావం బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు వచ్చే 2029 ఎన్నికల లక్ష్యంగా, బీసీలకు రాజ్యాధికారమే జెండాగా బీసీ ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమంగా కొనసాగించి, రాష్ట్రంలోని అగ్రకులాల పాలనకు బీసీలు చరమగీతం పాడనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, మహిళాఅధ్యక్షురాలు బి మని మంజరి, గొడుగు మహేష్ యాదవ్,ఈ నిరంజన్, బెల్లంకొండ రామ్మూర్తి, జజుల లింగంగౌడ్, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్,బైరి రవికృష్ణ, శ్యాంకురుమ తదితరులు

పాఠశాల భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి

కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నేతలు

సికింద్రాబాద్, మే 5 ప్రభావార్త: సీతాఫలమండిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు జూనియర్, డిగ్రీ కాలేజీ భవన నిర్మాణానికి మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి సికింద్రాబాద్ అఖిల పక్షం నేతలు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతాఫలమండిలోని పాఠశాల భవన నిర్మాణ పనులు నిధులు రూ. 30కోట్లు విడుదల కాకపోవడంతో ఆగిపోయాయని తెలిపారు. విద్యార్థులు దూర ప్రాంతంలో ఉన్న పాఠశాల భవనాల్లో చదువుకుంటున్నారని వారు తెలిపారు. అలాగే తార్నాక విజయ డెయిరీ ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనంలో పునరుద్దరించాలని వారు కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పాఠశాలల ప్రాంగణాలను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్, కాంపల్లి శ్రీనివాస్ ఇతర నేతలు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

కంటోన్మెంట్,మే 5 ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లి నెహ్రూ నగర్ పార్కు వద్ద సాయి సాత్విక్ మహిళా సంఘం అధ్యక్షురాలు లావణ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ డాకూ నాయక్, మెప్మ కో.. ఆర్డినేటర్ యాదయ్య, సుధాకర్‌రావ్, మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు సి.సంతోష్ యాదవ్, చిర్రబోయిన వైష్ణవి యాదవ్ బద్రి యాదవ్, ధన లక్ష్మి,శేఖర్ ముదిరాజ్,శ్రీనాథ్,రసీద్ తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేటలో బిజెపి సంబురాలు...

బేగంపేట మే 5,ప్రభాతవార్త :

పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సాధిం చిన చారిత్రాత్మక విజయాల పట్ల రాంగోపాల్‌పేట డివిజన్‌లో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు.ముందుగా మాజీ కార్పోరేటర్ చీరె సుచిత్ర ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.అనంతరం ర్యాలీగా రాణిగంజ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరె సత్యనారాయణ(శ్రీకాంత్)తో పాటు సీనియర్ నాయకులు ఎస్ ఆర్ మల్లేష్,ఎస్. మనో హర్,డాక్టర్ రామ్ వెంకట్,డిఆర్ శ్రవణ్,సూర్యవంశీ ప్రవీణ్,ఆనంద్ వ్యాస్,గోపి కిషన్ జీ పాల్గొని కార్యకర్తల ను ఉత్సాహ పరిచారు.ఈ సందర్భంగా చీరె సుచిత్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, సుపరిపాలన కు ప్రజలు ఇచ్చిన తీర్పు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇంకా నరేంద్రపాల్, మహేష్, అశ్వని,మదన్, సతీష్, యా దగిరి,శ్రీధర్, జహంగీర్,అరుణ్, ధనరాజ్, పాల్సే మాజీ, సంకేత్‌మాజీ,నాగార్జునకుమార్,అభినవ్,నిపుణ్,విజయ్,అరుణ్,వి.బి.సంతోష్,హరి,సత్తి తదితరులు పాల్గొని మిఠాయిలు పం చుకుని ఆనందాన్ని వ్యక్తం చేసారు.

మానవత్వం క్షీణిస్తుండడం ఆందోళనకరం

-తమిళనాడు మాజీ గవర్నరు పి.ఎస్.రామ్మోహన్‌రావు

కె.ఆర్.కె.మూర్తిని సత్కరిస్తున్న రామ్మోహన్‌రావు, జస్టిస్ భవానిప్రసాద్, మహ్మద్‌రఫీ, చెన్నయ్య, బుజ్జి తదితర అతిథులు

రవీంద్రభారతి, మే 5 ప్రభాతవార్త : సమాజంలో నానాటికీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగి పోతున్నా మనుషుల్లో మానవత్వం క్షీణిస్తుండడం దౌర్భాగ్యం, ఎంతో ఆందోళకరమని తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నరు పి.ఎస్.రామ్మోహన్‌రావు వాపోయారు. యువకళావాహిని, కళావిపంచి సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.భవానీ ప్రసాద్ సభాధ్యక్షతన బొప్పన ఆంజనేయులు 102 జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామ్మోహన్‌రావు విశిష్ట అతిథులు డా. జె.చెన్నయ్య, డా. మహ్మద్‌రఫీ, నిర్వాహక సంస్థల అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ, బొప్పన నరసింహారావు(బుజ్జి) తదితరులతో కలిసి ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు కె.ఆర్.కె.మూర్తిని ఘనంగా సత్కరించి బొప్పన ఆంజనేయులు ఆత్మీయ పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, నటుడు శంకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంబూరి విజయశ్రీ చౌదరి, డా. తాతినేని గోపాలరావు, సురేష్‌బాబు, నాట్యగురు సజని వల్లభనేని తదితరులు పాల్గొన్నారు. సభకుముందు సజనీ బృందం నృత్యకదంబం ఆహుతులను ఆకట్టుకుంది.

జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదితా : ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న నియోజకవర్గం శాసనసభ్యులు నవీన్ యాదవ్.

యూసుఫ్‌గూడ మే 5 ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయటం జరుగుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని దీర్ఘకాల సమస్యలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. నియోజకవర్గం పరిధిలోని యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, రహమత్‌నగర్, ఎర్రగడ్డ ప్రాంతాలకు సంబంధించిన నాలాల సమస్యలను వివరించారు. ఆయా ప్రాంతాలలో నాలా పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి సాంకేతికంగా సమగ్ర సర్వే నిర్వహించి సంబంధిత శాఖల సమన్వయంతో సంయుక్తంగా పరిశీలన చేపట్టాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన మురుగు, చెత్తను తక్షణమే తొలగించి అవసరమైన ప్రాంతాలలో విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వేసవి కాలం ముగిసే లోపు సంబంధిత ప్రాంతాలను సందర్శించి పూర్తి నివేదికను సిద్ధం చేసుకుని వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. భవిష్యత్‌లో కూడా ఎలాంటి వరద సమస్యలు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికలతో పనులు పకడ్బందీగా చేపట్టాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు.

ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలసాహిత్య సమ్మేళనం తోడ్పడతాయి : డా. కె.వి.రమణాచారి

సారస్వత పరిషత్తు ప్రచురణలను ఆవిష్కరిస్తున్న వరప్రసాదరెడ్డి, రమణాచారి, శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి తదితర అతిథులు

నాంపల్లి, మే 6 ప్రభాతవార్త : రానున్నకాలంలో బాలసాహిత్యానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, బాలసాహిత్య సమ్మేళనాలు ఉత్తమ సమాజ నిర్మాణానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. బొగ్గులకుంట, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన బాలసాహిత్య సమ్మేళనం ఎంతో అర్థవంతం, అపూర్వంగా సాగింది. హైదరాబాద్‌తోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని నల్గొండ, సిరిసిల్ల, సిద్దిపేట, ఉట్నూరు. ఆదిలాబాద్, మిర్యాలగూడ, హనుమకొండ, నిజామాబాద్, వనపర్తి, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, తెనాలి, కర్నూలు, పార్వతీపురం, తమిళనాడులోని తిరుత్తణి తదితర అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన బాల సాహితీవేత్తలు బాలసాహిత్య వికాసం కోసం ఉత్తమ అభిరుచితో కృషిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొని బాలసాహిత్యానికి అత్యుత్తమ భవిష్యత్తు కల్పించే వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు సాగించారు. శాంతా వసంతా ట్రస్టు సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన రోజంతా నిర్విరామంగా సాగిన ఈ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, విశిష్ట అతిథిగా డా. కె.వి.రమణాచారి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. డా. చెన్నయ్య స్వాగతోపన్యాసంలో అయిదు సంవత్సరాలుగా ఉభయ తెలుగురాష్ట్రాలకు ప్రాతినిథ్యం కల్పిస్తూ బాలసాహిత్యమే భావిసాహిత్యం అనే భవనతో విస్తృతంగా ప్రతీయేటా రెండుసార్లు బాలసాహిత్య సమ్మేళనాలు విజయవంతం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి మహోన్నత ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు ఆర్థిక సౌజన్యం అందిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడుతున్న డా. కె.ఐ.వరప్రసాదరెడ్డిని ప్రశంసించారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా ఉభయ తెలుగురాష్ట్రాల నుండి ఎంపికచేసిన వారికి బాల సాహితీమిత్ర, బాల సాహితీమూర్తి పురస్కారాలను, పురస్కారంకింద ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహూకరించారు. అనంతరం పరిషత్తు ప్రచురించిన రచనా కళ, పిల్లల కథలు ఆరో సంపుటిలను ఆవిష్కరించారు.

మినీ ఫంక్షన్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావాలి : మాగంటి సునీతా గోపినాథ్

యూసుఫ్‌గూడ మే 05 ప్రభాతవార్త : పేద ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండేలా మినీ ఫంక్షన్ హాల్‌ను దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ నిర్మిస్తే ప్రస్తుతం ఏమాత్రం పట్టించుకు పోవడంతో దయానీయ స్థితిలోకి చేరిందని నియోజవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ మాగంటి సునీతా గోపినాథ్ అన్నారు. మంగళవారం రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్2లో ఉన్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హయాంలో నిర్మించబడిన ఫంక్షన్ హాల్ ప్రస్తుతం నిర్లక్ష్యంతో దయానీయ స్థితిలోకి చేరిందని పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన హాలు ఇలాంటి పరిస్థితిలో ఉండటం దురదృష్టకరమన్నారు. ఇప్పటి వరకు ఫంక్షన్ హాల్ ప్రారంభించకపోవడంతో నిర్వహణ బాధ్యతలు ఎవరూ పట్టించుకోక పోవడంతో ఆకతాయులు కొందరు అందులోని ఫ్యాన్లను, లైట్లను తదితర వంటి వాటిని ధ్వంసం కావడంతో నిరుపయోగంగా మారింది. వెంటనే మంమతులు చేపట్టి హాలును ఉపయోగానికి అనుకూలంగా మార్చాలని సూచించారు. ఆదేవిధంగా ఫంక్షన్ హాల్ పరిసరప్రాంతాలలో జరుగుతున్న అక్రమ చెత్త పారవేతపై ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్2లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో సమస్యలు పరిశీలిస్తున్న నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాగంటి సునీతా గోపినాథ్.

తలసీమియా వ్యాధిపై అవగాహన పాదయాత్ర

చార్మినార్,మే 5 ప్రభాతవార్త :

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు చంద్రకాంత్ అగర్వాల్

అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన తలసీమియాపై నెక్లెస్ రోడ్డు లో అవగాహన పాదయాత్రను నిర్వహించనున్నామని తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు శశికాంత్ అగర్వాల్ తెలిపారు. మంగళవారం రాఘవేంద్రనగర్ కాలనీలోని టిఎస్‌సిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ ఎనిమిదివ తేదీన ఉదయం ఆరు గంటలకు నెక్లెస్ రోడ్డు వద్ద రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తారని, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొంటున్నారని తెలిపారు.అనంతరం టిఎస్‌సిఎస్‌లో జరగనున్న కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ, విఎస్ఆర్ మూర్తి పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు.2035 నాటికి తెలంగాణను తలసీమియా రహితంగా మార్చాలనే సంకల్పంతో సొసైటీ పని చేస్తున్నదని 4500 మంది తలసీమియా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నామని,రోగికి అవసరాన్ని బట్టి నెలలో రెండుసార్లు రక్తం ఎక్కిస్తున్నామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ తలసీమియా వ్యాధిపై ప్రజలలో అవగాహన కలిగించటానికి పదివ తేదీన నగరంలోనిపలు ప్రాంతాలలో మోటార్ బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. సమావేశంలో తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ప్రతినిధులు కె.రత్నావల్లి,డాక్టర్.సుమన్,అలీంబేగ్ పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చడానికి స్వచ్చంద సంస్థలు ముందుకు రావాలి

...రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

చిక్కడపల్లి మే 5 ప్రభాతవార్త : సామాన్యులు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో నిర్వాహకుడు కోవ రాహుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్, నేతలు వివిస్టి రాజు, శ్రీకాంత్, ఉమేష్, శ్రీనివాస్, సురేష్, నీరజ్, లక్ష్మి, లావణ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

చార్మినార్,మే 5 ప్రభాతవార్త :



బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పశ్చిమ బెంగాల్, అసోం,పుదుచ్చేరి రాష్ట్రాలలో విజయం సాధించిన సందర్భంగా ప్రజలకు దారుషిఫా చౌరస్తా వద్ద మిఠాయిలు ఆయన పంపిణీ చేశారు.

వినియోగదారులకు ముకుంద్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా గ్యాస్ సరఫరా

ముషీరాబాద్, మే 5, ప్రభాతవార్త: స్థల వివాద కారణంగా అమర్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులుగా ఉన్న వారికి తాత్కాలికంగా ముకుంద్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలెండర్‌లు సరఫరా చేస్తున్నట్లు సర్కిల్ 6 ఏఎస్ఓ దీప్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ గత అనేక సంవత్సరాలుగా దోమలగూడలోని అరవింద్‌నగర్‌లో ఉన్న గోదాము ద్వారా అమర్‌గ్యాస్ ఏజెన్సీ పేరిట ఇండియన్ గ్యాస్ సరఫరా జరుగుతోందని, అయితే ఇటీవల గోదాం స్థల యజమాని, అమర్‌గ్యాస్ నిర్వాహకులు చేసుకున్న అగ్రిమెంట్ పూర్తవటంతో ఈ గోదాముల గ్యాస్ సిలెండర్ల సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. అమర్ గ్యాస్ ఏజెన్సీ వినియో గదారులకు తాత్కాలికంగా బర్‌కత్‌పురా చౌరస్తాలోని ముకుంద్ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ పొందవచ్చునని, వినియోగదారు లు ఎవరూ ఆందోళన చెందవద్దునని ఆమె పేర్కొన్నారు. వివరాలకు 04027566343, 27562264, 9394766343, 93908 31818 నెంబర్లకు ఫోన్‌చేయవచ్చునని సూచించారు.

ముదిరాజులను బిసిడీ నుండి బిసిఏలోకి మార్చాలి

మంత్రులు పొన్నం,వాకిటి శ్రీహరికి ముదిరాజ్ విద్యావంతుల వినతి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ప్రొఫెసర్ దినేష్ ముదిరాజ్, నాగేశ్వర్, చెన్నయ్య, పూల నాగరాజు తదితరులు

హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త: ముదిరాజ్‌లను బిసిడి నుంచి బిసిఏలోకి మార్చాలని ముదిరాజ్ విద్యావంతుల వేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం వేదిక చైర్మన్ ప్రొఫెసర్ దినేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది.అనంతరం అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలలో ముదిరాజుల జనాభానే ఎక్కువగా ఉందని ఇది ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయమేనని, జనాభాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ వారు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, వెంటనే ముదిరాజులను బిసి డి నుండి బీసీఏ లోకి మార్చాలన్న అంశం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ విద్యావంతుల వేదిక కన్వీనర్లు డాక్టర్ జులు నాగేశ్వర్ ముదిరాజ్, డాక్టర్ చెన్నయ్య ముదిరాజ్, కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ డైరెక్టర్ పూల నాగరాజు, ప్రముఖ సామాజికవేత్త పిట్టల కుమార్, డాక్టర్ ఈర్ల రాకేష్, డాక్టర్ పెప్పేటి మల్లికార్జున ముదిరాజ్, మట్టపల్లి వెంకట రమణ ముదిరాజ్ పాల్గొన్నారు.

కేరళ ఫలితాలే దేశవ్యాప్తంగా పునరావృతమవుతాయి

చిక్కడపల్లి మే 5 ప్రభాతవార్త :

కేరళలో కాంగ్రెస్ సాధించిన అద్భుత విజయం దేశవ్యాప్తంగా పునరావృతం అవుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని ఆంధ్ర కేఫ్ వద్ద సికింద్రాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.బీజేపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా కేరళ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారని, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశమంతటా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు. మోదీ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, అభిషేక్, హఫీజ్, సాయిరాం, నర్సింగ్, సబర్మతి రాజు, శ్రీనివాస్, కృష్ణ యాదవ్, నరేందర్ యాదవ్, సాల్మన్ రాజ్, నవీన్, బాబూరావు, రాజేష్, కెన్నెడీ, మధుమతి, కవిత, సుబ్బ న్న, అభిషేక్, సురేష్ యాదవ్, చందు, అప్పు, శ్రీకాంత్, నవీన్, మోహన్, భాస్కర్ రెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్-M, MMC (HQ), తార్నాక
టెండర్ ప్రకటన
క్ర.సం.1, నిట్ నం. 02/SE/MMC(HQ)/DEE-II/K312026-27, తేది: 05.05.2026
పని పేరు: MMC-CE(M)- తార్నాక, హుడా కాంప్లెక్స్, మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ యొక్క కేంద్ర కార్యాలయానికి హౌస్ కీపింగ్, ప్లంబర్ మరియు విద్యుత్ సర్వీస్‌ల నియామకం. మొత్తం (రూ.లక్షలలో): 69.24. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06.05.2026 మ.3.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది: 12.05.2026 మ.3.00 గం. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 12.05.2026 మ.3.30 గం. ప్రైస్ బిడ్ తెరచు తేది: 12.05.2026 మ.3.45 గం. పేరు, చిరునామా, కార్యాలయం, ఫోన్ నం.: SE-M, MMC హెడ్ క్వార్టర్స్, తార్నాక, 9154768808. తదుపరి వివరాలు @ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్-M (HQ), మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్, తార్నాక
DIPR.No.1955-PP/CL/Advt/1/2026-27, తేది: 05.05.2026

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
CHANGE OF NAME
I, J V Ramana Murthy S/o. Kameswara Rao Jeedigunta R/o. F.No.101, MSR Plaza, Sai Anurag Cly, Bachupally, Medchal Malkajgiri Dist., T.G. Changed My Minor Daughter Name from Lalitha Nakshatra D/o. J V Ramana Murthy to Jeedigunta Sri Lalitha Sai Nakshatra D/o. Venkata Ramana Murthy Jeedigunta.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

మల్కాజిగిరి మే 5, ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ 3.5 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సత్య మూర్తి, బాబు సత్యనారాయణ సంపత్ రావు కాలనీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి,చారి, కరణం గోపి,రత్నభూషణ్ రావు, కిషోర్,సచిన్, ప్రసాద్,ఎస్ఎఫ్ఎ రాములు, తదితరులు పాల్గొన్నారు

విహెచ్ హనుమంతరావును బిసి సంక్షేమ శాఖ సలహాదారుడిగా నియమించడం అభినందనీయం : పోల్కం శ్రీనివాస్

మలక్ పేట మే 5, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ, విహెచ్ హనుమంతరావు ని తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ సలహాదారునిగా నియమించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ మేరు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడుగా నియమితులైన సీనియర్ బీసీ నాయకులు వీహెచ్ హనుమంతరావును పోల్కం శ్రీనివాస్ మేరు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్ను శివకుమార్, ఆదిమూలం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేస్తాం : బొక్క భాగ్యలక్ష్మి

ముసారాంబాగ్‌లో సంబరాలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి & నాయకులు సండడి సురేందర్ రెడ్డి, అనుముల భరత్, నవీన్ పటాలే తదితరులు

మలక్ పేట, మే 5, ప్రభాతవార్త: తెలంగాణలో బిజెపి జెండాను ఎగురవేస్తామని డివిజన్ మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి విజయం సాధించడంతో ముసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మూసారంభాగ్ టీవీ టవర్, ముసారాంబాగ్ టీ జంక్షన్ వద్ద సండడి సురేందర్ రెడ్డి, బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు అనుముల భరత్ కుమార్, బీజేవైఎం అధికార ప్రతినిధి నవీన్ పటాలే తదితరులతో కలిసి బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలను అందజేసి ఘనంగా బీజేపీ పార్టీ విజయ సంబురాలు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 74 సంవత్సరాలకు పశ్చిమ బెంగాల్ లో మెజారిటీ మార్క్ సాధించామని పేర్కొన్నారు. ఇదొక చారిత్రాత్మక విజయమని, బెంగాల్ లో ఇప్పటికన్నా మరింత అభివృద్ధి, పురోగతి సాధిస్తుందని, ఇన్నాళ్ళకు బెంగాల్ ప్రజలు రాక్షస పాలన నుండి విముక్తి చెందారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో బిజెపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అసమర్ధ పాలనతో విగిపోయిన తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాము యాదవ్,యాదగిరి సురేందర్, జక్క మోహన్ రెడ్డి,విశాల్, సుబ్బరిశివ,చందు,పరశురాం,శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,సంతోష్,హరి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థినికి సన్మానం

కుషాయిగూడ మే 5, ప్రభాతవార్త: రాంపల్లి గ్రామానికి చెందిన ఓరగంటి బాలరాజు, స్వాతి దంపతుల కుమార్తె ఓరగంటి యామిని రాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో 530 మార్కులు సాధించి కీసర మండలంలో మొదటి ర్యాంక్ సాధించడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ రూరల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి యామినిని సన్మానించారు. ఆమె విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ ఇంటర్ కాలేజ్‌కు సంబంధించిన పూర్తి ఫీజును తానే భరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, యామిని చదువుకు తాను పూర్తిగా బాధ్యత తీసుకుంటానని, ఆమె ఉన్నత హోదాను సాధించే వరకు అండగా నిలుస్తానని తెలిపారు. యామిని భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించి, రాంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ , ఉపాధ్యక్షులు రామారం గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం సేవా కార్యక్రమాలు : ఉప్పల

పూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, మే 5 ప్రభాతవార్త: సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. అస్సాం రాష్ట్రంలోని కామాఖ్య దేవాలయంలో తన పుట్టిన రోజు సందర్భంగా శ్రీనివాస్‌గుప్త కుటుంబ సమేతంగా విశేష భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతదేశంలో అత్యంత ప్రాచీన శక్తిపీఠాలలో ఒకటైన ఈ పవిత్ర దేవాలయంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో పూజల ద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందన్నారు. సమాజానికి సేవ చేయడం తన ప్రధాన లక్ష్యం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఉప్పల స్వప్న, కుమారుడు ఉప్పల సాయి కిరణ్, శార్వారీ, ఉప్పల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికలతో బిఆర్ఎస్ బలోపేతం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్ మెట్ , మే 5,ప్రభాతవార్త : పార్టీని గ్రామ స్థాయి వరకు పటిష్టం చేయడంలో సంస్థాగత ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని 188 నేరేడ్మెట్, 189 కౌకూర్-యాప్రాల్ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డివిజన్ స్థాయి కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను చేర్చాలని పిలుపునిచ్చారు. సాధారణ సభ్యత్వాన్ని రూ.10గా, క్రియాశీలక సభ్యత్వాన్ని రూ.50గా నిర్ణయించినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని, మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలపర్చేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అలాగే నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన యువ నాయకుడు సుమన్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశాలకు హాజరైన నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయగా, భారీ సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, వీరేశం, జేపీసీ వెంకన్న, ఖలీల్, జీకే హనుమంతరావు, కరంచంద్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శోభ, విక్రమ్, రమేష్, ప్రవీణ్, చిందం శ్రీనివాస్, కనకరాజు, ప్రమీల, శ్రీలత, హనుమాన్ చారి, బాలరాజు, మల్లేష్ యాదవ్, రాజేష్, ముంతాజ్, రుబీనా, నవనీత, శివ గౌడ్, సాయి, సుమన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రాజు, అరుణ్ రావు, సందీప్, రాజేష్ గౌడ్, గంగాధర్, శంకర్రావు, మోహన్, రఘుపతి రెడ్డి, రేణుక, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం: మడిగల లక్ష్మారెడ్డి

ఆస్మాన్ ఘాడ్ డివిజన్ గడ్డిఅన్నారంలో సంబరాలు నిర్వహిస్తున్న బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాడిగల లక్ష్మారెడ్డి, నాయకులు నిరంజన్ యాదవ్, సామ మల్లారెడ్డి, సామ తిరుమల్ రెడ్డి తదితరులు.

మలక్ పేట, మే 5, ప్రభాతవార్త: బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బిజెపి వెస్ట్ బెంగాల్ ,అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో విజయకేతనం ఎగురవేయడంతో బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆస్మాన్ డివిజన్ గడ్డి అన్నారం లో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, నాయకులు సామా మల్లారెడ్డి, సామ తిరుమల రెడ్డి తదితరులతో కలిసి బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలను అందజేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజల అభివృద్ధి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. ప్రధాని మోడీ సాధ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని వివరించారు. దేశ ప్రజలు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు మద్దతు తెలుపుతూ బిజెపికి మరోసారి ఘనమైన విజయాన్ని అందించారని కొనియాడారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోడీ నాయకత్వాన్ని మరింత బలపరిచారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితోనే విజయం చేకూరిందని తెలిపారు. దేశ ప్రజలు సుస్థిరమైన పాలన కోరుకుంటున్నారని అందుకు నిదర్శనమే ఈ విజయాలు అని తెలిపారు. గ్రేటర్ ఎన్నికలలో బిజెపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తున్నామని తెలిపారు. గ్రేటర్ లో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజులారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందు ప్రదీప్ కుమార్, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సంబరాలు నిర్వహించిన బిజెపి నాయకులు

వాహనదారులకు స్వీట్స్ తినిపిస్తున్న లింగాల హరిగౌడ్



కర్మన్‌ఘాట్‌లో సంబరాల్లో పాల్గొన్న వంగ సిద్ధాంత్‌రెడ్డి, పోరెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు

సైదాబాద్, మే 5 ప్రభాతవార్త: పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల్లో బిజెపి విజయంతో చంపాపేట, సైదాబాద్, ఆస్మాన్‌ఘడ్‌లలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆస్మాన్‌ఘడ్ డివిజన్‌లో బిజెపి సీనియర్ నాయకులు లింగాల హరిగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 21 రాష్ట్రాల్లో ఎన్డీఏ అధికారంలో ఉందన్నారు. దేశ ప్రజలంతా బిజెపిని, నరేంద్రమోడి పాలనను విశ్వసిస్తున్నారనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. బిజెపి భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధి నవీన్ పటాలే స్థానికులకు స్వీట్స్ పంచిపెట్టారు.

కర్మన్‌ఘాట్ చౌరస్తాలో.. కర్మన్‌ఘాట్ చౌరస్తాలో బిజెపి నాయకులు వంగ సిద్ధాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో బిజెపి సాధించిన విజయం పార్టీ సిద్ధాంతాలపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చీర గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగార్జున కాలనీ వద్ద.. మూడు రాష్ట్రాల్లో బిజెపి సాధించిన విజయం సాధించడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం మధుకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డిల ఆధ్వర్యంలో నాగార్జున కాలనీ ఆర్చ్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణాలో కూడా బిజెపి అధికారంలోకి రానుందన్నారు. ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరేందర్‌బాబు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో..చంపాపేటలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టింగ్లికార్ రాజేష్, పాశం శ్రీశైలం, శ్రీనివాస్ నాయుడు, సిల్వేరు అనిల్ కుమార్, భానుక రమేష్ పాల్గొన్నారు.

సైదాబాద్‌లో.. మూడు రాష్ట్రాల్లో బిజెపి సాధించిన విజయం సాధించడంతో సైదాబాద్ మెయిన్ రోడ్డుపై బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, వీరేందర్ బాబు, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విజయగణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఉప్పల్ శ్రీ విజయ గణపతి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 5 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీ విజయ గణపతి ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య స్వామితోపాటు, సహస్రాధిక ఆలయ ప్రతిష్టాకర్త టిటిడి వేద పండితులు బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణపతి హోమం, లక్ష్మీనరసింహ స్వామి అభిషేకం, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. ఆలయం వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, సమాజంలో ఐక్యత, సౌహార్ధతను బలపరచడంలో ఈ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, మహంకాళి నర్సింహ, కొండల్ రెడ్డి సత్యరాజ్‌గౌడ్, పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ ఇంచార్జీ ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాజేష్ ముదిరాజ్, మహేందర్, చైతన్య, అమర్, పల్లె రమేష్ గౌడ్, జగదీష్, జంగయ్య, శంకర్, సత్యం, సోను గౌడ్, ఎడ్ల అంజయ్య, పిట్టల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు ప్రజలు సహకరించాలి: డిసి సమ్మయ్య



సరూర్‌నగర్, మే 5 ప్రభాతవార్త: ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య కోరారు. మంగళవారం ఆయన సర్కిల్ పరిధిలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు కాలనీల్లో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. ఈ మేరకు ఆయన సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ గురించి వివరించారు. ఓటరు జాబితా సక్రమంగా తయారయ్యేందుకు మ్యాపింగ్ ప్రక్రియ, కుటుంబ సభ్యుల నమోదు వంటి అంశాలు కీలకమని అన్నారు. ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తున్న బిఎల్ఓలకు ప్రజలు సహకరించి సక్రమమైన వివరాలు ఇవ్వాలని కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్నా బిఎల్ఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లెలగూడ, మీర్‌పేట్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయాలు, లెనిన్‌నగర్ కమ్యూనిటీ హాల్, బడంగ్‌పేట్ జడ్పీ పాఠశాల బడంగ్‌పేట్ శివనారాయణపురం కమ్యూనిటీ హాల్, అల్మాస్‌గూడ వార్డు ఆఫీస్, రాజీవ్ గృహకల్ప గణేష్ మండపం తదితర ప్రాంతాల్లో స్పెషల్ రివిజన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ మేరకు ఆయా కేంద్రాల్లో మ్యాపింగ్ చేయించుకోవాలని డిసి తెలియజేశారు.

విజయంతో బిజెపి నేతల హర్షం



ఎల్.బి.నగర్, మే 5 ప్రభాతవార్త: మూడు రాష్ట్రాలలో బిజెపి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో నాగోల్, కొత్తపేట, చైతన్యపురి డివిజన్ బిజెపి మాజీ కార్పొరేటర్లు చింతల అరుణా సురేందర్‌యాదవ్, నాయకోటి పవన్ కుమార్, రంగ నరసింహగుప్తాలు హర్షం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధికి మూడు రాష్ట్రాల ప్రజలు పట్టం కట్టారని అన్నారు. పదవ తేదీన సికింద్రాబాద్ ఫెరేడ్ గ్రౌండ్లో జరిగే సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పంగ శ్యామ్‌కుమార్, జయప్రకాష్, రుద్రాల శంకర్, వజీర్ కుమార్ పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు : జెడ్‌సి రాధిక గుప్తా

ఉప్పల్ జోనల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు

ఉప్పల్, మే 5 ప్రభాతవార్త : ఉప్పల్ జోన్ పరిధిలోని ఉప్పల్, కాప్రా, నాచారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఎంఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా అధికారులతో కలిసి పర్యటించారు. ఉప్పల్, కాప్రా, నాచారం సర్కిళ్లను సందర్శించి సిటీ ప్లానర్ కృష్ణ మోహన్‌తో కలిసి పలు భవనాల భవన అనుమతులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు సమీక్షించారు. నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేయాలని, అనుమతికి విరుద్దంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. భవన యజమానులు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు ఆధునిక పరికరాలు : కమిషనర్

దోమల నియంత్రణకు ఆధునిక యంత్రాలు అందజేస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 5 ప్రభాతవార్త : దోమల నియంత్రణ చర్యలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఎంటమాలజీ విభాగాన్ని ఆధునిక పరికరాలు అందజేసినట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మల్కాజిగిరి ఎంఎంసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగానికి అవసరమైన పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో దోమల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం కీలకమని, అధికారులు వీటిని సమర్ధవంతంగా వినియోగించి క్షేత్రస్థాయిలో చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ఈ చర్యలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, సీనియర్ ఎంటామాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ నాయకత్వాన్ని బలపరిచిన మూడు రాష్ట్రాలు

బిజెపి విజయోత్సవ వేడుకలలో రాధాధీరజ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శేఖర్‌జీ తదితరులు

ఎల్.బి.నగర్, మే 5 ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బిజెపి స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో బీజేపీ ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయోత్సవ వేడుకలలో భాగంగా చిత్రాలేఅవుట్లో బాణాసంచా కాల్చి, ప్రజలకు మిఠాయి పంపిణీ చేసి, కాషాయపు జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్‌మాతా కీ జై నినాదం వినిపించింది ఇదే గడ్డపై అని,జనసంఘ్‌కు బీజం వేసింది కూడా ఇదే బెంగాల్ అన్నారు. ఇంత గొప్ప చరిత్ర ఉన్న నేల ఇంతకాలం తప్పుడు దారిలో నడిపించబడిందన్నారు. నేడు ఈ దుర్మార్గపు పాలనకి చరమగీతం పాడి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు. తర్వాత తెలంగాణాలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మే 10వ తేదీన పరేడ్‌గ్రౌండ్స్‌లో నరేంద్రమోడీ భారీ బహిరంగ సభకు విజయవంతం చేసేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శేఖర్‌జీ,పిట్టా ఉపేందర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, రాములునేత, సుమన్, బలరాం, షకీరా, రజిని తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై చర్యలు తీసుకోవాలి : వనిపల్లి



వినతిపత్రం అందజేస్తున్న వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు.

వనస్థలిపురం. మే,5.ప్రభాతవార్త సినీ నటుడు ప్రకాష్ రాజ్ శ్రీరాముడు మరియు సనాతన ధర్మంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకాష్ రాజ్ అనేక సార్లు కేవలం హిందూ ధర్మం మీద మాత్రమే విమర్శాత్మక వ్యాఖ్యలు చేస్తూ, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ, వారి ఆగ్రహానికి కారణం అవుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని తెలుగు చలనచిత్ర నిర్మాణ మండలి, మా ఆర్టిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (24 రకాల కార్మిక సంఘాల నాయకులు మరియు సభ్యుల అసోసియేషన్)లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సినీ నటుడు పసునూరి శ్రీనివాసులు, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్గాం యశ్వాల్ గౌడ్, ఉపాధ్యక్షులు మూలా అనిల్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ యాదవ్, జిల్లా కార్యదర్శి నరేష్ యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు విజయశ్రీ చౌదరి, చైతన్యపురి డివిజన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల సుమన్ గౌడ్, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

హెచ్ఎంటీ కాలనీలో సీసీటీవీ అవగాహన కార్యక్రమం

కాలనీ వాసులకు సీసీ టీవి ఉపయోగాలపై వివరిస్తున్న ఎస్‌హెచ్ఓ ధనుంజయ

నాచారం మే 5 ప్రభాతవార్త : హెచ్ఎంటీ కాలనీ, నాచారంలో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ధనుంజయ్ గౌడ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్‌సింగ్, ఎస్ఐ విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు కాలనీ వాసులతో సమావేశమై తమ భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ వ్యవస్థలు నేరాలను నిరోధించడంలో, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో మరియు కాలనీలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ పనులపై డిప్యూటీ కమిషనర్ పర్యటన

వివరాలను సేకరిస్తున్న డిసి సుధీర్ సింగ్ చిత్రంలో జింకల మల్లేష్

తార్నాక, మే 5 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి పరిధిలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాల నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సుధీర్ సింగ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా క్యాంప్ నం.6, వీసీ లార్జ్, జేమ్స్ ఓస్మానియా ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలను పరిశీలించారు. బీఎల్ఓలు ఆనంద్ కుమార్, లీలావతి, మాధవి నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బిఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ యాకూబ్ షరీఫ్, రాజు, ఖాజా, అరుణ్,గుండెల్లి మధుకర్ తదితర స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి అండదండలు భక్తులపై ఉండాలి : లచ్చిరెడ్డి

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డి .

వనస్థలిపురం. మే,5. ప్రభాతవార్త. సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి జాతర సందర్భంగా బి యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆంజనేయ స్వాము లవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయ స్వామి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర రంగా రంగా వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని జాతరకు విచ్చేసే భక్తులందరికీ ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిన్న యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

తుల్జా భవానీ సేవలో సబితా ఇంద్రారెడ్డి

తుల్జాపూర్ భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వెండి ఖడ్గాన్ని, డాలును అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి ఆమె కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి

సరూర్‌నగర్, మే 5 ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ బిఆర్ఎస్ పక్ష ఉపనాయకురాలు, మాజీ మంత్రి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి మహారాష్ట్రలోని తుల్జాభవానీ మాతను మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తన జన్మదినం సందర్భంగా కుమారులైన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి, యువ నాయకుడు కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డిలతో పాటు కోడళ్లు, కుటుంబ సభ్యులతో కలిసి తుల్జాపూర్‌కు తరలివచ్చిన ఆమె తన ఆరాధ్య దైవమైన భవానీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్యులు సబితారెడ్డితో పాటు ఆమె కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అక్కడి పూజారులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. పూజల సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి ఖడ్గాన్ని, డాలును భవానీ అమ్మవారి సాక్షిగా తన కుమారులతో కలిసి ఆలయానికి విరాళంగా అందజేశారు. పూజల అనంతరం సబితా ఇంద్రారెడ్డిని అక్కడి పూజారులు ఆశీర్వదించగా ఆలయ ముఖ్యులు ఆమెను సన్మానించి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

ద్వారకామాయి సాయిబాబా పీఠంలో మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ పూజలు

ద్వారకామాయి బాబా పీఠాన్ని సందర్శించిన మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శోభన్‌ను ఆశీర్వదించి ఆధ్యాత్మిక గ్రంథాలను అందజేస్తున్న పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

సరూర్‌నగర్, మే 5 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక బోధనల ద్వారా లోక కళ్యాణానికి అదే విధంగా మూగ జీవాలను ఆదరిస్తూ వాటి పట్ల కారుణ్యం చూపుతూ ఆదర్శంగా నిలుస్తున్న మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాన్ని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నూతన ఇన్స్‌పెక్టర్‌గా బదిలీపై వచ్చిన బండారి శోభన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి అయిన శ్రీ పాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన శ్రీ దత్త సిద్ధాంత ఆదికర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ఇన్స్‌పెక్టర్ బృందానికి సాయిబాబా దర్శనం చేయించారు. అనంతరం వేద సహిత ఆశీర్వచనం చేసి బాబా వారి శేష వస్త్రంతో సన్మానించి పలు ఆధ్యాత్మిక గ్రంథాలను ఇన్స్‌పెక్టర్‌కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.